

2

లో

సదర్ ఉత్సవాలకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వానం

- మెదక్‌లో నిర్వహించనున్న సదర్ ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానం అందజేత.



ఆదివారం 15 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:08

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ధాన్యాన్ని తూకం వేసి ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి నవంబర్ 14 ప్రజా జ్యోతి:

కౌడిపల్లి మండల పరిధిలోని , బుజరంపేట్,గ్రామంలో మహిళ సంఘం భవనం,ను వడ్ల కొనుగోలు కేంద్రంను కూకట్లపల్లి, బుజరంపేట్ గ్రామలలో శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వడ్ల కొనుగోలు కేంద్రాలను మరియు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ వడ్ల కొనుగోలు కేంద్రాలు సత్వినియోగం చేసుకోవాలని అన్నారు. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం చే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని ప్రైవేట్ దళారులకు విక్రయించి నష్టపోకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామా గౌడ్, కుకుట్లపల్లి సర్పంచ్ కుమార్, బుజరంపేట సర్పంచ్ శ్రీనివాస్,నగ్సానిపల్లి సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ లు గోపాల్ , అనిల్, రామాంజ నేయులు, బి ఆర్ ఎస్ నాయకులు దుర్గా రెడ్డి, అమర్సింగ్,శ్యాం సుందర్ , కాంత రావు, రాజు, యూత్ అధ్యక్షుడు మంగళపర్తి సంటీప్ కుమార్, పోల నవీన్ కుమార్, ఐకెపి ఎపిఎం సంగీత మరియు రైతులు పాల్గొన్నారు.







పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్లు

- గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి

నవంబర్ 14 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షల ఎతెలియజేశారు అనంతరం నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ను, పలువురు కార్యవర్గ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాపర్తిలో బాల్య వివాహాల నిర్మూలనపై బాలసభ

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ

బాధ్యతగా కృషి చేయాలి: సర్పంచ్ జైపాల్ డి

కల్హేర్, నవంబర్ 14, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలం రాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ సర్పంచ్. డి జైపాల్ ఆధ్వర్యంలో బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిషేధం, బాలల హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జైపాల్ మాట్లాడుతూ .. బాల్య వివాహాలు సమాజానికి ఒక సామాజిక సమస్యగా మారుతున్నాయని, చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం వల్ల బాలబాలికల విద్యాభ్యాసం, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బాలల చదువుకునే వయస్సులో వారిని పనుల్లోకి పంపించడం, బాల కార్మికులుగా మార్చడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం, వారి హక్కులను గౌరవించడం, సురక్షితమైన వాతావరణంలో ఎదిగేలా చూడటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, బాల కార్మిక వ్యవస్థకు సంబంధించిన ఘటనలు ఎదురైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాలల హక్కులపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించినప్పుడే బాల్య వివాహాలు లేని, బాల కార్మిక వ్యవస్థ లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సర్పంచ్ జైపాల్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సిర్గాపూర్ ఎస్టీ హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థిని అదృశ్యం?

- విద్యార్థిని కనిపించకపోవడంతో తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బందిలో ఆందోళన

కల్హేర్, నవంబర్ 14, ప్రజాజ్యోతి:

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ ట్రైబల్ హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని కనిపించకుండా పోవడం కలకలం రేపింది. విద్యార్థిని ఆచూకీ తెలియకపోవడంతో తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బందిలో ఆందోళన నెలకొంది.విద్యార్థిని అదృశ్యమైన విషయం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆమె ఆచూకీ కనుగొనేందుకు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. విద్యార్థిని ఎప్పుడు, ఏ పరిస్థితుల్లో కనిపించకుండా పోయింది? అదృశ్యానికి గల కారణాలేమిటి? అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం!



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:



14-11-2026 మధ్యాహ్నం 2 గంటల సమయంలో... ఎన్ హెచ్-65పై ఉన్న పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఓ కంటైనర్ లారీ మృత్యువులా దూసుకొచ్చింది!? మియాపూర్‌కు చెందిన 61 ఏళ్ల మహమ్మద్ రుకుముద్దీన్... తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా, అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన కంటైనర్ లారీ (టీఎస్ 06 యు డి 7205) ఆయనను ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.? సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సంగారెడ్డి రూరల్ పోలీసులు... మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.?మృతుడి కుమారుడు మహమ్మద్ అజీముద్దీన్ ఫిర్యాదు మేరకు... క్రైమ్ నం. 648/2026, సెక్షన్ 106(1) బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు అధికారి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మధుసూదన రెడ్డి వెల్లడించారు."

సదర్ ఉత్సవాలకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 14 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఈనెల 21వ తేదీన సాయంత్రం 4 గంటలకు మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలోనిర్వహించనున్న సదర్ ఉత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వానం అందజేశారు.ఈ మేరకు మెదక్ అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తిరుపతిరెడ్డి నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి ఆయనను కలిసి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

- "పిల్లల ప్రజావాణి"మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో

- బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు

- అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 14 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యలు మరియు అభిప్రాయాలను నేరుగా తెలుసుకొనిపరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాలో పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నవంబర్ 16, 2026న సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా, ముఖ్యంగా నిరుపేద, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులు మరియు అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయ జిల్లా ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రత్యేకంగా లి"పిల్లల ప్రజావాణి డెస్క్"లి ఏర్పాటు చేసి, పిల్లల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను సావధానంగా విని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకొనున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, కార్మిక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొని పిల్లలకు సంబంధించిన సమస్యలపై తక్షణ స్పందన తెలియజేయనున్నామన్నారుబాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, అభివృద్ధి, బాలలపై హింస, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు చేపట్టనున్నారు.పిల్లల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, తీసుకున్న చర్యలు, పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఫిర్యాదులు స్వీకరించే సమయంలో పిల్లల గోప్యత, భద్రత మరియు గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నారు.లిపిల్లల గొంతుకను వినడం, వారి హక్కులను గౌరవించడం, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జిల్లా యంత్రాంగం బాధ్యత.లి ఈ కార్యక్రమంలో పిల్లలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యలనుతెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చెప్పారు.బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాలలందరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు హక్కులతో కూడిన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.



మెదక్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి లేకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డితిరుపతిరెడ్డి.

నవంబర్ 14 మెదక్ జిల్లాబ్యూరో ప్రజాజ్యోతి :

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మెదక్ జిల్లాను వెంటనే కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించి మిగతా మండలాలను విస్మరించడం సరికాదన్నారు. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా కరువు ప్రాంతాలను గుర్తించకుండా క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మంజీరా పరివాహక ప్రాంతంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని, చివరి దశలో ఉన్న పంటలు సైతం నీరులేక నాశనమయ్యాయని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులు పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులకు పరిహారం అందించాలని కోరారు. కౌలు రైతులను కూడా పరిహారం పరిధిలోకి తీసుకురావాలని, పూర్తిగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొక్కజొన్న, జొన్న విత్తనాలను సబ్సిడీపై అందించాలని, కోతులు, అడవి పందుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తిరుపతిరెడ్డి కోరారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, లారీల కొరత లేకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర కల్పించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో జిల్లాలోని రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హెచ్చరించారు.



కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన.... కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు.....

కొల్చారం, నవంబర్ 14(ప్రజా జ్యోతి)

మాజీ మంత్రి ఎమ్మెల్యే కె తారక రామారావును మర్యాదపూర్యకంగా కలిసిన కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు కొనాపూర్ సంతోష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించిన సంతోష్ రావు ఈ సందర్భంగా కేటీఆర్ రాబోయే ఎన్నికలలో దృష్టిలో పెట్టుకొని యువతను బలోపితం చేయాలని వారు సూచించారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు కొనాపూర్ సంతోష్ రావు సూచించారు.



ఘనంగా భారతదేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలు

నవంబర్ 14 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వతంత్ర సమర పోరాటంలో అలుపెరుగని పోరాట యోధుడిగా, స్వాతంత్ర అనంతరం దేశానికి తొలిప్రధానమంత్రిగా దేశానికి దశ దిశా నిర్దేశం చేస్తూ ప్రపంచ దేశాల్లో మంచి పరిపాలికుడిగా పేరుగాంచిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి యొక్క జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లలు అంటే అమితమైన ప్రేమ నేటి ఈ చిన్నారులే ఈ దేశానికి కాబోయే దిక్సూచి లని ఆయన ఆలోచన విధానం అందుకే చాచా నెహ్రూగా ఈనాటి గూడ ఈ దేశ ప్రజల గుండెల్లో ఉండిపోయిన చాచా నెహ్రూ. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందు గు ల. గంగాధర్ , కో ఆప్షన్ సభ్యులు ఎండి తహరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ పంతులుగారు, గాడి రమేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ , మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్, దేవి సింగ్ నాయక్ , ముజామిల్, మహమ్మద్ మైసన్ , మహమ్మద్ అన్వర్ ఫ్రూట్స్ , జాయ్ ముర్రే , మహేశ్వరి, బుడ్డ రాజు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్హేర్ ఎన్‌హెచ్‌సీ సెంటర్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కల్హేర్, నవంబర్ 14, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండల కేంద్రంలోని ఎన్‌హెచ్‌సీ (ఎన్. హేజ్. సి) సెంటర్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత వికాసం, భవిష్యత్తు అభివృద్ధిపై చిన్నారులకు అవగాహన కల్పించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని విద్యా, సామాజిక రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా వేడుకలను నిర్వహించారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవ వేడుకలు సందడిగా సాగాయి.



చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలతో నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్ సమావేశం..



కొల్చారం, నవంబర్ 14(ప్రజాజ్యోతి)

భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 137 వ జయంతిని పురస్కరించుకొని మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ ఆధ్వర్యంలో చిన్నారులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోని చదువుకోవాలని అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ప్రభుత్వం చేపట్టిన భోజన కార్యక్రమాలను నేను ప్రకారంగా పిల్లలకు అందించాలని



సూచించారు. అంగన్వాడీలలో ప్రతిరోజు పప్పు, గ్రుడ్డు పిల్లలకు భోజనాలు పెడుతున్నారని, పిల్లలకు వేడి చేస్తుందని ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు మహిళలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ అలా జరగకుండా చూస్తామని అంగన్వాడి టీచర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయిని వెంకట నరసింహులు, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, ఆశ వర్కర్ నాయిని నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ, వార్డు సభ్యులు చిత్తారి సంతోష భాస్కర్, సింధు అనసూయ, గొల్ల మధులత కుమారస్వామి, మండల నాయకులు నాయిని రాయన్న, దాసు రాములు, కొప్పుల యేసు రాజు, మల్టీపర్పస్ వర్కర్స్ ప్రభుదాస్, శ్రీహరి తదితరులు పిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

- పాల్గొన్న మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్

కౌడిపల్లి నవంబర్ 14 ప్రజా జ్యోతి:

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ వాలీబాల్, ఫుట్ బాల్ ,కిట్స్ ను, మరియు బహుమతులను అందజేస్తూ వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ"నేటి బాలలే రేపటి భారత దేశ నిర్మాతలు"అని వారికి నాణ్యమైన విద్య, మంచి సంస్కారం, క్రమశిక్షణ, ప్రేమ, ప్రోత్సాహం మరియు సురక్షితమైన బాల్యం అందించడమే మనం పిల్లలకు అందించే గొప్ప బహుమతి అని అన్నారు. పిల్లలలో దాగివున్న సృజనాత్మకత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలి అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరం కూడా బాలల హక్కులను గౌరవిద్దామని, బాల్యాన్ని కాపాడుకుని భవిష్య భారతాన్ని నిర్మిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఎంపీ ఓ రామారావు, వార్డు సభ్యులు లక్ష్మీ శరత్ కుమార్, మంగళపర్తి సందీప్ కుమార్,దేవేందర్, పంచాయతీ కార్యదర్శి నగేష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్, అనిల్ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కల్హేర్--పిట్లం రహదారి పనులు ప్రారంభం తాత్కాలికంగా మూసివేత

మార్థి, మాసనపల్లి మార్గాల్లో ప్రయాణం చేయాలని వినతి

కల్హేర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రం నుంచి పిట్లం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై పంచాయతీరాజ్--రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. పనుల నేపథ్యంలో ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేయడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిట్లం ప్రాంతంలో రోడ్డు అభివృద్ధి పనుల కారణంగా వాహనదారులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు గతంలో కూడా నమోదయ్యాయి.

తాత్కాలిక మూసివేత

రహదారి పనులు కొనసాగుతున్న కారణంగా సంబంధిత అధికారులు ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. దీంతో కల్హేర్ నుంచి పిట్లం వైపు రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సి వస్తోంది. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించేవారు, అత్యవసర పనుల నిమిత్తం వెళ్లేవారు, స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రజల వినతిపనులు జరుగుతున్న ప్రాంతంలో



ప్రయాణికులకు ఇబ్బంది తక్కువగా ఉండేలా తగిన సూచిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే, పనులు పూర్తయ్యే వరకు మార్థి, మాసనపల్లి మార్గాల ద్వారా ప్రయాణం చేయాలని వాహనదారులకు వినతి చేస్తున్నారు.

అధికారులకు విజ్ఞప్తి



రహదారి పనులను వేగంగా చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. పనులు పూర్తయిన వెంటనే రాకపోకలను పునరుద్ధరించి, ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు పనుల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేందుకు అధికారులు సమన్వయంతో వేగంగా పనిచేయాలని ప్రజల కోరిక.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగంచేసుకోవాలి - సర్పంచ్.... యోహాన్

నవంబర్ 14 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ సలహాతో పనిచేస్తున్న సహన సంస్థ ఆధ్వర్యంలో వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్టగళ్ల మోహన్ సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ నుండి ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని సహన సంస్థ ముఖ్య ఉద్దేశంతో పని చేస్తున్న ఈ సంస్థ గ్రామ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని పలు సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తూ బడి పిల్లలందరూ కల్చరల్ యాక్టివిటీస్ పైన మగ్గు చూపేటట్లు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించాలని సంస్థ నిర్ణయం తీసుకుంది అన్ని గ్రామాలలో బాల కార్మికులు లేని ఆదర్శ గ్రామాలుగా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్లాలని సంస్థ ముందడుగు వేసిందని తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరం ను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ పుట్టగల్లా మోహన్ గారు మాట్లాడుతూ సంస్థ బడి పిల్లల కోసం చేస్తున్న సందర్భంలో గ్రామాలలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని మంచి కార్యక్రమం సహన సంస్థ తీసుకుందని అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.గ్రామ సర్పంచ్ పుట్టగళ్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశం సెక్రెటరీ శ్రీదేవి పంచాయతీ పాలకవర్గం వార్డ్ మెంబర్లు. గ్రామపంచాయతీ కార్మికులు పెంటయ్య అనిల్ లక్ష్మణ్ నర్సింలు శేఖర్ సహన సంస్థ ప్రతినిధులు సత్యనారాయణ, సాతెల్లి నరేష్ మంజుల శ్రీకాంత్ సుజాత గ్రామ ప్రజలు మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ డాక్టర్లు. తమన్నా రెడ్డి , నందిని నాయుడు నర్సులు పావని, నందిని, నాగప్ప మార్కెటింగ్ మేనేజర్, సురేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విగ్రహం ధ్వంసం ఘటన నిరసిస్తూ విశ్వకర్మల ర్యాలీ

- మద్దతు తెలిపిన డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

నవంబర్ 14 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట శివారులో బ్రహ్మంగారి విగ్రహం ధ్వంసం ఘటనను నిరసిస్తూ నర్సాపూర్ పట్టణంలో విశ్వకర్మ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధ్వంసమైన విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని తానే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విశ్వకర్మ సంఘాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఆలయ నిర్మాణంలోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేఘమాల, కార్యదర్శి స్వాతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,విశ్వకర్మ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.





పిల్లల మనసులను అర్థం చేసుకోండి..

ప్రేమతో పెంచండి.....

- మందలింపుల కంటే ఆప్యాయతే ముఖ్యం.....

- చదువుతో పాటు ఆటపాటలకూ సమయం కేటాయించాలి.....





కొల్చారం, నవంబర్ 14(ప్రజా జ్యోతి)

నేటి పోటీ ప్రపంచంలో చిన్నారులపై చదువుల ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం పాఠశాలకు వెళ్లినప్పటి నుంచి సాయంత్రం ఇంటికి చేరుకునే వరకు పాఠాలు, గృహపాఠాలు, పరీక్షలు, వివిధ విద్యా కార్యక్రమాలతో పిల్లలు శారీరకంగా, మానసికంగా అలసిపోతున్నారు. ఇలాంటి సమయంలో ఇంటికి వచ్చిన పిల్లలకు తల్లిదండ్రుల నుంచి లభించాల్సింది మందలింపులు కాదు.. ప్రేమ, ఆప్యాయత, అనురాగం, పిల్లలు ఇంటికి వచ్చిన వెంటనే అల్లరి చేసినా, చిన్నచిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కోపం ప్రదర్శించకుండా ఓర్పుతో వ్యవహరించాలి. వారి ప్రవర్తన వెనుక ఉన్న భావాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. పిల్లలను దగ్గరకు తీసుకొని ప్రేమగా పలకరిస్తూ, వారికి అర్థమయ్యే రీతిలో మంచి చెడులను వివరించాలి. ప్రతి చిన్న విషయానికీ మందలించడం, ఇతర పిల్లలతో పోల్చడం, చదువు విషయంలో అతిగా ఒత్తిడి చేయడం వల్ల చిన్నారుల్లో భయం, ఆత్మన్యూనతాభావం, మానసిక ఆందోళన పెరిగే అవకాశం ఉంది.

- చదువుతో పాటు ఆటపాటలూ అవసరమే...

పిల్లల ఎదుగుదలలో చదువు ఎంత ముఖ్యమో ఆటపాటలు కూడా అంతే ముఖ్యం. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత కొంత సమయం వారికి ఇష్టమైన ఆటలు ఆడుకునే స్వేచ్ఛను కల్పించాలి. రోజువారీ చదువులు, గృహపాఠాలతో పాటు విశ్రాంతి, ఆటలు, సృజనాత్మక కార్యక్రమాలకు తగిన సమయం కేటాయించాలి. దీనివల్ల పిల్లల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి పెరుగుతాయి. ఆటల ద్వారా పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం, జట్టుగా పనిచేసే గుణం కూడా అలవడుతుంది.

- పిల్లలను ఇతరులతో పోల్చకూడదు....

ప్రతి పిల్లవాడిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ, సామర్థ్యం ఉంటాయి. కొందరు చదువులో ముందుంటే మరికొందరు ఆటలు, కళలు, సృజనాత్మక కార్యక్రమాల్లో ప్రతిభ చూపుతారు. అలాంటప్పుడు ఇతర పిల్లలతో పోల్చడం, తక్కువ చేసి మాట్లాడటం చేయకూడదు. పిల్లలు సాధించిన చిన్నచిన్న విజయాలను సైతం గుర్తించి అభినందించాలి. మార్కులే ప్రతిభకు కొలమానం కాదని గుర్తించి, వారి ఆసక్తులు, అభిరుచులను ప్రోత్సహించాలి. దీనివల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరిగి తమ లక్ష్యాలను సాధించాలనే పట్టుదల ఏర్పడుతుంది.

- మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా చూడాలి.....

ప్రస్తుత ఆధునిక కాలంలో చిన్నారులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, టెలివిజన్, ఇతర తెరల ముందు గడుపుతున్నారు. దీనివల్ల వారి ఆటపాటలు, నిద్ర, చదువు, కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గే అవకాశం ఉంది. తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ వినియోగంపై తగిన పరిమితులు విధించాలి. ఖాళీ సమయాల్లో కథలు చెప్పడం, పుస్తకాలు చదివించడం, ఇంటి పరిసరాల్లో ఆటలు ఆడించడం, కుటుంబ సభ్యులతో కలిసి సమయం గడపడం వంటి మంచి అలవాట్లను ప్రోత్సహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా పిల్లల ముందు అనవసరంగా మొబైల్ ఫోన్లు వినియోగించకుండా ఆదర్శంగా నిలవాలి.

- పిల్లల బాల్యాన్ని ఒత్తిడితో కాకుండా ఆనందంతో నింపుదాం.....

పిల్లల బాల్యం తిరిగి రాదువారి చిన్ననాటి జ్ఞాపకాలు భయంతో, మందలింపులతో కాకుండా ఆనందం, ఆటపాటలు, ప్రేమానురాగాలతో నిండిపోవాలి. పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ, వారి అభిరుచులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. చదువులో రాణించాలనే ఆశతో వారి బాల్యాన్ని భారంగా మార్చకుండా, మంచి భవిష్యత్తుకు అవసరమైన మానసిక ధైర్యాన్ని అందించాలి. పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అవసరమైనప్పుడు ఉపాధ్యాయులతో కూడా సంప్రదించి వారి ఎదుగుదలకు సహకరించాలి.

- పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలి.....

తల్లిదండ్రుల పిల్లలతో కొంత సమయం గడుపుతూ వారి పాఠశాల విశేషాలు, స్నేహితులు. ఇష్టాయిష్టాలు,మనసులోని భావాలను తెలుసుకోవాలి. వారు చెప్పే చిన్నచిన విషయాలను సైతం శ్రద్ధగా వినాలి. పిల్లలు తమ సమస్యలను చెప్పినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా, వారి మాటలకు విలువ ఇవ్వాలి. భయపడకుండా తమ భావాలను వ్యక్తపరిచే స్వేచ్ఛను కల్పించాలి. తప్పులు చేసినప్పుడు శిక్షించడం కంటే వాటి వల్ల కలిగే పరిణామాలను ప్రేమతో వివరించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులే పిల్లలక మొదటి గురువులు, మంచి స్నేహితులుగా ఉండాలి.

ప్రేమానురాగాలే పిల్లలకు బలమైన పునాది.....

పిల్లలకు కేవలం మంచి విద్యను అందించడం మాత్రమే తల్లిదండ్రుల బాధ్యత కాదు. వారిలో మానవత్వం, ప్రేమ, గౌరవం, క్రమశిక్షణ, ఇతరుల పట్ల ఆదరణ వంటి విలువలను కూడా పెంపొందించాలి. ప్రేమను మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చూపించాలి. పిల్లలకు తల్లిదండ్రులపై నమ్మకం, ఆత్మీయత ఏర్పడినప్పుడే వార తమ సమస్యలను నిర్భయంగా పంచుకుంటారు. తల్లిదండ్రుల మాటలను కూడా ఇష్టపూర్వకంగా వింటారు. ఇంట్లో పెద్దలు పరస్పరం గౌరవించుకోవడం, ప్రేమగా మాట్లాడుకోవడం వంటి మంచి లక్షణాలు పిల్లలపై సానుకూల ప్రభావం చూపుతాయి..

ప్రేమతో కూడిన పెంపకమే ఉజ్వల భవిష్యత్తుకు పునాది.....

గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే పిల్లలకు ఖరీదైన బహుమతుల కంటే తల్లిదండ్రులు కేటాయించే విలువైన సమయం, ప్రేమతో పలికే మాటలు, ఆప్యాయంగా అందించే ఆలింగనమే ఎంతో గొప్ప బహుమతి. పిల్లలను మంచి మార్కులు సాధించే విద్యార్థులుగా తీర్చిదిద్దడమే కాదు.. మంచి మనసున్న మనుషులుగా ఎదిగేలా పెంచడం కూడా తల్లిదండ్రుల బాధ్యత. పిల్లల మనసులను అర్థం చేసుకొని ప్రేమతో, ఓర్పుతో, అనురాగంతో పెంచినప్పుడే వారు ఆత్మవిశ్వాసం, మానవీయ విలువలు కలిగిన ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు.

ఈ నెల 15 జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి వట్టిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వాస్

ప్రజా జ్యోతి నవంబర్ 14

అందోల్ నియోజకవర్గంలోని జమ్మియా కళాశాల, గ్రామం సుల్తాన్‌పూర్‌లో ఈ నెల 15-11-2026 నాడు ఉదయం 10:00 గంటలకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.ఉద్యోగం అసిస్టెంట్ ఆపరేటర్. వేతనము రూ.19,288/-.వీటితో పాటు డిప్లొమా, ఈఎస్ఐ సౌకర్యం కలదు. ఉచిత భోజన సౌకర్యము, ఉచిత రవాణా సౌకర్యము కలదు. పని చేయు ప్రదేశము కొంగరకలాన్, జీటే పార్క్, హైదరాబాద్. విద్యార్హతలు:పదవ తరగతి ఉత్తీర్ణత / ఇంటర్.18 సంవత్సరాలు నిండి ఉండాలి.అర్హతగల యువకులు జాబ్ మేళాకు కావలసిన ధ్రువపత్రాలు, క్యాంపస్ ఆర్ ఇంటర్వ్యూ మెమో, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మూడు, బయోడేటాతో హాజరుకావాలని కోరారు.బయోమెట్రిక్ పాస్ బుక్ ఒరిజినల్‌లో పాసు బిర్లాన్స్ కార్డులు తీసుకొని రావాలి.అర్హతగల యువకులు హాజరుకావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనజాల విశ్వాస్ కోరుతున్నారు.



దౌల్తాబాద్ జిల్లా పరిషత్ లో రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

- క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- క్రీడాపోటిల్లో గెలుపోటములు సహజమ్

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





హత్నూర 14నవంబర్ (ప్రజాజ్యోతి)

మండల్ పరిధిలో దౌల్తాబాద్ లో శనివారం నాడు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈక్రీడా పోటీలను ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ క్రీడలవల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.కాగా క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుకు నాందిగా బావించి గెలిచే వరకు పోరాడాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరుచ్చాలన్నారు.ఈపోటీల్లో ఉమ్మడి పది జిల్లాలకు చెందిన బాలికలు,బాలురు అండర్ 14విభాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎం ఈ వో వెంకట నర్సింలు,దౌల్తాబాద్ సర్పంచ్ సంగీత నర్సింలు జిల్లా నాయకులు వీరేశం గౌడ్ గుండ్లమాచున్నూర్ సర్పంచ్ శ్రీహరి,హత్నూర సర్పంచ్ ఎల్లయ్య మాజీ జెడ్పిటిసి ఆశయ దౌల్తాబాద్ ఉపసర్పంచ్ శేఖర్ గౌడ్,హత్నూర మండల్ మాజీ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు ఎల్చాల మధు,హత్నూర మండల్ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్ దౌల్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు ఎండి ఇబ్రహీం హత్నూర మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరేందర్,మాజీ ఎంపిటిసి ఆగమయ్య మాజీ సర్పంచ్ శ్రీకాంత్ దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సభ్యులు ఎండి గౌస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హత్నూర లో ప్రతిభను చాటిన పేద విద్యార్థి

- గ్రామానికి గర్వకారణంగా నిలిచిన నల్లోల్ల శ్రావణి

- 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ - 10 వేల నగదు బహుమతి

హత్నూర 14నవంబర్ (ప్రజాజ్యోతి)

మండల కేంద్రమైన హత్నూర గ్రామ సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య రెండవ కుమార్తె నల్లోల్ల శ్రావణి,హత్నూర కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం నాడు 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్‌గా నిలిచి గ్రామానికి గర్వకారణంగా మారింది.చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో అద్భుతమైన ప్రతిభను కనబరిచిన శ్రావణిని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.అదేవిధంగా నిర్మాన్ అర్గనైజేషన్ (నిర్మాన్ ఆర్గనైజషన్)కూడా శ్రావణి ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకంగా రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఒక విద్యార్థిని సాధించిన విజయం కేవలం ఆమె కుటుంబానికే కాకుండా,పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు కూడా గర్వకారణం.శ్రావణి సాధించిన ఈ విజయం గ్రామంలోని ఇతర విద్యార్థినులకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.ఈ సందర్భంగా ప్రతిభావంతురాలైన శ్రావణికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు, హత్నూర గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. చదువులో ప్రతిభకు గుర్తింపు కృషికి తగిన గౌరవం శ్రావణి విజయం హత్నూర గ్రామానికి గర్వకారణంమని అన్నారు.



సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

- ఇందిరమ్మ ఇళ్ల నుంచి రైతుల సమస్యల వరకు..

పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని - కలెక్టర్ ప్రతీక్ జైన్ హామీ

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, అభివృద్ధి పనులపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జాప్యంపై అభ్యంతరం

నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 823 ఇళ్లను ప్రతిపాదించగా, కేవలం 207 ఇళ్లకు మాత్రమే మంజూరు లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన 616 ఇళ్లను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఎల్-1 జాబితాలో పేర్లు ఉన్న లబ్ధిదారులకు సైతం ఇళ్ల మంజూరులో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఏఐ ఫోటో క్యాప్చరింగ్ పేరుతో ప్రక్రియను జాప్యం చేస్తుండటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించలేకపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం కొనసాగించాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఎమ్మెల్యే కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తయినప్పటికీ, రైస్ మిల్లర్లు లారీ లోడ్లను సకాలంలో తీసుకోవడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి తూకం వేసిన తర్వాత గోదాములకు లేదా రైస్ మిల్లులకు తరలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైస్ మిల్లులకు ప్రభుత్వం నుంచి టార్గెట్లు కేటాయించలేదనే కారణంతో ధాన్యాన్ని తీసుకోవడం లేదని తెలిపారు. దీంతో కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో ధాన్యం నిల్వ చేయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు.అకాల వర్షాలు కురిసినప్పుడు ధాన్యం తడవకుండా గన్నీ బ్యాగులు, అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు సరిపడా గోదాం సదుపాయాలు కల్పించాలని కోరారు.పంటలు వేసిన తర్వాత విద్యుత్ అంతరాయం ఏర్పడినపుడు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని మీూా చింత ప్రభాకర్ గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పుల కారణంగా ఈసారి వరి దిగుబడి కూడా తగ్గిందని, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని త్వరగా విక్రయించి తమ వ్యవసాయ పనులు కొనసాగించుకోవాలనుకుంటున్న తరుణంలో కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని తెలిపారు.

మామిడిపల్లి ఈద్గా స్థల సమస్య పరిష్కరించాలి

మామిడిపల్లి గ్రామంలోని ఈద్గా స్థల సమస్యను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంట పక్కన ఉన్న స్థలానికి సంబంధించి ఇప్పటికే ఫైల్ ప్రక్రియ పూర్తయిందని, తహసీల్దార్ భౌతికంగా పరిశీలించి సర్వే కూడా నిర్వహించారని తెలిపారు. అయితే ఎన్‌హెచ్ఏఐ అధికారులు మట్టిని రోడ్డు నిర్మాణ పనుల పనుల్లో మట్టిని తరలించడం వల్ల అక్కడ పెద్ద గుంత ఏర్పడిందని, దీంతో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరగా, దానికి బదులుగా మరోచోట అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

మునిదేవుని పల్లి భూసేకరణలో రైతులకు న్యాయం చేయాలి

మునిదేవునిపల్లి గ్రామంలో టీజీఐఐసీ ద్వారా భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, భూములు కోల్పోతున్న రైతులకు పూర్తి పరిహారం చెల్లించకముందే ప్రైవేటు వ్యక్తులతో సర్వేలు చేయిస్తూ పనులు ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులందరికీ పూర్తి పరిహారం అందించిన తర్వాతే తదుపరి పనులు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.అదేవిధంగా భవిష్యత్తులో గ్రామానికి అవసరమయ్యే కనీస మౌలిక సదుపాయాల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించి ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

ఆరూర్ లో గ్రామ అవసరాలకు భూమి కేటాయించాలి

ఆరూర్ గ్రామంలో టీజీఐఐసీ ద్వారా చేపడుతున్న భూసేకరణలో భాగంగా ఆలయాలు, కుంటలు కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని కుంటలు భవిష్యత్తులో భూగర్భ జలాల స్థిరత్వానికి ఎంతో ఉపయోగ పడతాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.అన్ని భూములను భూసేకరణలో కలిపేసి గ్రామానికి అవసరమైన స్థలాలు లేకుండా చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో గ్రామానికి స్మశానవాటిక ఏర్పాటు చేసుకోవడానికి కూడా స్థలం లేకుండా పోయే ప్రమాదం ఉందని. కాబట్టి ఆలయాలు, కుంటలు, స్మశానవాటికతో పాటు గ్రామానికి అవసరమైన కనీస సదుపాయాల కోసం భూమిని మినహాయించాలని కోరారు.

సంగారెడ్డి బైపాస్ రోడ్డు నిర్మాణంలో మ్యాప్ ప్రకారం వెడల్పు ఉండాలి

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టౌన్ ప్లానింగ్ మ్యాప్ ప్రకారం ఎక్కడైతే 60 అడుగుల వెడల్పు సూచించబడిందో అక్కడ 60 అడుగులు, ఎక్కడైతే 80 అడుగుల వెడల్పు సూచించబడిందో అక్కడ 80 అడుగుల మేర రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా అంచనాల్లో పొందుపరిచిన విధంగా డివైడర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తూ రోడ్డు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్‌ను కోరారు.

పోతిరెడ్డిపల్లి స్మశానవాటికకు ఇబ్బందులు లేకుండా చూడాలి

సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు నిర్మిస్తున్న ఆరు వరుసల రహదారి పనుల్లో భాగంగా సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని పోతిరెడ్డిపల్లి స్మశానవాటికలో సగానికి పైగా స్థలం రోడ్డు నిర్మాణంలో కలిసిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.స్మశానవాటిక వెనుక భాగంలో ఉన్న నాలాపై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భూమిని సమకూర్చి స్మశానవాటికకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అవసరమైన నిర్మాణాలను ఎన్‌హెచ్ఏఐ అధికారుల ద్వారానే



చేపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా సంగారెడ్డి చౌరస్తా వద్ద ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.

చెర్యాల గ్రామంలో కుల భవనాలకు కేటాయించిన స్థలాన్ని కాపాడాలి

చెర్యాల గ్రామ పరిధిలో జిల్లా స్థాయిలో వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ఆ స్థలానికి పక్కనే ఉన్న భూమిని టీజీఐఐసీ పేరుతో తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కుల భవనాల నిర్మాణానికి ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని మినహాయించి, ఆ సంఘాలు తమ భవనాలను అభివృద్ధి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ఇరిగేషన్ కల్వర్టులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

రైతులకు ఉపయోగపడే విధంగా కొండాపూర్ గ్రామ పరిధిలో ఇరిగేషన్ కాల్వపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా నాగాపూర్ గ్రామానికి సంబంధించిన ఇరిగేషన్ కల్వర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు అందజేశారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్లు మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రస్తావించిన అన్ని అంశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందిస్తూ, రెండు మూడు రోజుల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్ల మంజూరుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా వెంటనే చేస్తామని తెలిపారు.ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.